A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 54 బుధవారం - 23 -ఆగస్ట్ - 2023 పేజీలు 4. వేల :4 /



## పద్మావతినగర్ లో

# మున్సిపల్ స్టేడియం స్థలం ఆక్రమణ.

### -డిటిసిపి నిబంధనలకు పరిష్కారం ఏదీ! -కళ్ళు మూసుకున్న నంద్యాల మున్సిపాలిటి

### -స్పందనలో మాజీ ఫిర్యాదు -విచారణకు ఆదేశించిన కలెక్టర్

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 22: పద్మావతినగర్ సొసైటి మరో అక్రమం వెలుగు చూసింది. ఇప్పటికే కెసి కెనాల్ చానల్ను ఆక్రమించిన సొసైటీ సభ్యుల స్థలాలను రద్దు చేసి మరొకరికి కేటాయిస్తున్న అంశాలు వెలుగులోకి వచ్చిన విషయం పాఠకులకు విధితమే. తాజాగా పద్మావతినగర్ సొసైటీ లే అవుట్లోని రిజర్వు సైట్ లో రూ. కోట్ల విలువైన స్థలాన్ని సొసైటి అప్పటి అధ్యక్షుడు భరత్ కుమార్ తన సమీప బంధువుకు రిజిస్ట్రేషన్ చేసిన విషయం వెలుగు లోకి వచ్చింది. పద్మావతినగర్
సొసైటికి డిటిసిపి విధించిన నిబంధనలకు పరిష్కారం చూపకపోవడం ఒకవంతయితే సొసైటి కోసం సేకరించిన స్థలాన్ని మున్సిపాలిటికి అప్పగించకపోవడం మరో వంతుగా కనిపిస్తుంది. నంద్యాల నడిబొడ్డులో రూ. కోట్ల విలువైన మున్సిపల్ స్థలం కబ్జాకు గురైనా నంద్యాల మున్సిపాలిటి కళ్ళు మూసుకుంది. స్పందనలో సొసైటి మాజీ డైరెక్టర్ సుధాకర్ బాబు ఫిర్యాదుతో కబ్జా బాగోతం బయట పడింది. మున్సిపల్ రిజర్వు స్థలంలో స్టేడియం నిర్మాణం జరిగింది. స్పోర్ట్స్ అథారిటికి కలెక్టర్ చైర్మెన్ గా వ్యవహరిస్తారు. స్టేడియం స్థలం కావడంతో కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ విచారణకు ఆదేశించారు. సొసైటి అక్రమాలు వెలుగు చూస్తున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన శాఖలు నిస్తేజాన్ని ప్రదర్శిస్తున్న వైనం00 అందిస్తున్న కథనం ఇది.

**వివరాల్లోకి వెళితే...**

నంద్యాల జిల్లా కేంద్రంలో శ్రీనివాస హౌసింగ్ సొసైటి పట్టణ నడిబొడ్డున 52.59 ఎకరాల్లో పద్మావతినగర్ సొసైటి లే అవుట్ ను వేసింది. అందులో రోడ్లకు 17.30 ఎకరాలు పోగా, 10 శాతం ప్రభుత్వ నిబంధనల మేరకు 5.26 ఎకరాలను రిజర్వు స్థలాలను డిటిసిపి అఫ్రోవల్కు చూపించింది. అందులో ఏడు రిజర్వు స్థలాల్లో ఒక స్థలాన్ని అసమున్సిపల్ స్టేడియం నిర్మాణానికి మున్సిపల్ కౌన్సిల్ అనుమతి తీసుకున్నారు. డిటిసిపి అనుమతి సమయంలో విధించిన నిబంధనల్లో శ్రీనివాస కాలేజ్ సమీపంలో సొసైటి 26.5 సెంట్లను సేకరించాలని స్పష్టంగా తెలియజేసింది. సొసైటి 26.5 సెంట్లను సేకరించింది. రిజర్వు స్థలం అనుమతి సమయంలో 3.04
ఎకరాలుగా గుర్తించారు. సొసైటీ సేకరించిన 26.5 సెంట్లలో 18 సెంట్లు రోడ్ల కోసం కేటాయించారు. రిజర్వు స్థలం 3.04 ఎకరాలు కాగా నంద్యాల మున్సిపల్ కౌన్సిల్ 2.98 ఎకరాలను మున్సిపల్ స్టేడియానికి కేటాయించింది. మిగిలిన 6.10 సెంట్లను సొసైటి ప్లాట్ గా చూపించింది. అప్పటి అధ్యక్షుడు భరత్ కుమార్ బంధువు సత్యనారాయణకు రిజిస్ట్రేషన్ చేశారు. ఆయన నుంచి కటకం భరత్ కుమార్ కుమారుడు, ప్రస్తుత అధ్యక్షుడు కటకం శశిధర్ భార్య హిమబిందువు పేరిట ప్రస్తుతం రిజిస్ట్రేషన్ ఉంది. సొసైటి కోసం సేకరించిన స్థలాన్ని ఇప్పటి వరకు మున్సిపాలిటికి అప్పగించలేదు. మున్సిపల్ స్టేడియం నిర్వహణను జిల్లా స్పోర్ట్స్ అథారిటి పర్యవేక్షిస్తుంది.



స్పోర్ట్స్ అథారిటికి జిల్లా కలెక్టర్ చైర్మెన్ గా వ్యవహరిస్తున్నారు. రిజర్వు స్థలాన్ని మున్సిపాలిటి మున్సిపల్ స్టేడియానికి అప్పగించే సమయంలోనే విస్తీర్ణం 3.04 ఎకరాలుగా కాగా 2.98 ఎకరాలను ఎలా కేటాయించింది ! అన్నది ఇప్పుడు ప్రధాన అంశంగా మారింది. స్టేడియం నిర్మాణానికి అప్పగించే సమయంలోనే ఆక్రమణకు గురైనట్లు తెలిసినా అప్పటి మున్సిపల్ అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారన్నదానిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆక్రమణ అటుంచితే ఆ స్థలంలో భవన నిర్మాణానికి మున్సిపాలిటి అనుమతి మంజూరు చేయడం తదితర అంశాలన్ని వెలుగు చూశాయి. మాజీ డైరెక్టర్ సుధాకర్ బాబు కలెక్టర్ కు స్పందనలో ఫిర్యాదు చేయడంతో స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ కలెక్టర్ కావడంతో విచారణకు ఆదేశించారు. రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.




## అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావాన్ని జయప్రదం చేయండి.

ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు ఆగస్టు 22 :. సెప్టెంబర్ 15న జరప తలపెట్టిన అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావం సెప్టెంబర్ 15న విజయవాడలో జరుగుతుందని ఈ కార్యక్రమానికి అగ్రిగోల్డ్ ఏజెంట్లు మరియు కస్టమర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లికార్జున పిలుపునిచ్చారు మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన ఏజెంట్లు మరియు కస్టమర్ల సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి కే శ్రీనివాసులు పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ ఏజెంట్లుగా ప్రజల వద్ద నుండి చిన్న మొత్తాలు వసూలు చేసి కంపెనీకి జమ చేసిన సొమ్ముతో కంపెనీ స్థిరాస్తులను కూడబెట్టి బాధితులకు ఎగనామం పెట్టిందన్నారు అలాంటి సంస్థల స్థిరాస్తులను ప్రభుత్వం స్వాధీన పరుచుకుని బాధితులకు నగదు చెల్లింపులు జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు ఎన్నికల ముందు పాదయాత్ర సందర్భంగా అధికారం చేపట్టిన వారం రోజుల్లో అగ్రిగోల్డ్ సంబంధించిన కస్టమర్లకు పూర్తి మొత్తాలు చెల్లిస్తామని హామీ ఇచ్చి నాలుగున్నర సంవత్సరాలైనా సీఎం జగన్మోహన్ రెడ్డి పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు అగ్రిగోల్డ్ సొమ్ము మొత్తం చెల్లించే విధంగా చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర ఆందోళన సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు కొత్తపల్లి పాములపాడు వెలుగోడు మండలాల అగ్రిగోల్డ్ ఏజెంట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి ప్రతాప్ నాయకులు చాంద్ బాషా వీరేశ్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మా భూమిని కబ్జా చేశారు మా భూమి మాకు ఇప్పించండి మహా ప్రభో.

ఆంధ్ర ప్రగతి మంత్రాలయం ఆగస్టు 22: కర్నూల్ జిల్లా మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడబూరు మండల పరిధిలోని హులికనివి గ్రామంలో 29 సర్వే నెంబర్ గల 4.77 సెంట్లు భూమి ఏ నాగరాజు, ఏ ఉరుకుంద కు కలదు వారికి దక్షిణంగా ఉన్న గౌర ముద్దమ్మ సర్వే నెంబర్ 30 లో 3.31కలదు కానీ వారు సర్వే నెంబర్ 29లో నుండి 33 సెంట్లు కబ్జా చేశారు.అందుకు గాను ఎ నాగరాజు, ఏ ఉరుకుందు గత కొన్ని నెలలుగా తహశీల్దార్ కార్యాలయంలో 3,4సార్లు చలాన కట్టి మా భూమిని సర్వే చేయమని కోరారు.అందుకు గౌర ముధమ్మ,కుటుంబ సభ్యులు అడ్డుకుంటున్నారు.29సర్వే నెంబర్ గల రైతులు గౌరవ హై కోర్టు ను ఆశ్రయించి వారికి రావలసిన భూమిని కొలచి వారికి ఇవ్వవలసిందిగా కోరారు.అందు కు హై కోర్టు అనుమతించింది కొలిచి,సరి హద్దులు వేయ వలసిందిగా తహాసర్దార్ కు పంపించడం జరిగినది. ఎమ్మార్వో ఆర్ ఐ సర్వేయర్,అధికారులు అందరూ వచ్చిన వారిని అడ్డుకొని తిరిగి పంపించారు.అలా 3,4 సార్లు జరగడం తో పోలీస్ వారు రక్షణతో సర్వే చేయడానికి వెళ్తే మళ్ళీ అడ్డుకొని పోలీస్, ఎమ్మార్వో పై దాడికి పాలు పడ్డారు.అందుకు ముఖ్య కారకులు అడ్వకేట్ చంద్రయ్య,రాజేంద్ర ప్రసాద్ లు ఉన్నారు.



# పాత్రికేయుల రిలే నిరాహార దీక్షలకు మద్దతిచ్చిన జిల్లా ఆర్యవైశ్య సంఘం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 22: నంద్యాల పట్టణంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టిన పాత్రికేయుల రిలే నిరాహారదీక్షల కు జిల్లా ఆర్య వైశ్య సంఘం మద్దతు తెలిపింది.ఆర్య వైశ్య సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీ బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్త, ఉపాదక్ష్యులు కసెట్టీ చంద్రశేఖర్,మండల అధ్యక్షులు నాగరాజు,హక్కుల సాధన సమితి పట్టణ అధ్యక్షులు జే.వి. సి.ప్రసాద్,ఎం.వి.ఫాన్సీ చంద్రమౌళి,నవీన్, సాయి,వి. సి.కాలనీ శంకర్,జనార్ధన్,సుబ్బారావు తదితరులు దీక్షా శిబిరం వద్దకు వచ్చి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి,ప్రజలకు,అధికారులకు వారధులు పాత్రికేయులు అన్నారు.విధి నిర్వహణలో అన్యాయాలు,అక్రమాలు వెలుగులోకి తేసూకొని రావడం పాత్రికేయుల విధులన్నారు.మహానంది కి చెందిన వార్త విలేకరి మధు అన్యాయాలపై రాస్తున్న వార్తలను జీర్ణించుకోలేక దాడి చేయడం దారుణమని ఖండించారు.ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న పాత్రికేయునిపై ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఎదుటనే డాడీ జరగడం సిగ్గుచేటన్నారు.ఒక పాత్రికేయునిపై దాడి చేసి మరో పాత్రికేయునిపై ఎస్సీ కేసు పెట్టడం దారుణమని అన్నారు. పెట్టీ కరోనా విపత్తులో అందరూ ఇళ్లలో వుంటే ప్రాణాలను లెక్కచేయకుండా పాత్రికేయులు వార్తలు సేకరించారనీ గుర్తుచేశారు.ప్రభుత్వాలు పైసా జీతాలు ఇవ్వకున్నా వృత్తిపై వున్న అంకితభావం తో యడ్స్ పై వచ్చే కమీషన్ తోనే కుటుంబాలు నెట్టుకొస్తున్నారు అన్నారు.పాత్రికేయుల ను



ఇబ్బందులు పెట్టకుండా డాడీ చేసిన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. పాత్రికేయుల కు అందరూ మద్దతు తెలపాలని కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలను విస్తృతంగా తీసుకెళ్లండి.

## -వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 22:
ప్రైవేట్ నెట్వర్క్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ డా.జఫ్రూల్ల, జిజిహెచ్ సూపరింటెండెంట్ వరప్రసాద్, ఆరోగ్యశ్రీ డిస్టిక్ కోఆర్డినేటర్ రూపేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ నిధులు కేవలం 18 శాతం మాత్రమే వస్తున్న నేపథ్యంలో... ప్రైవేట్ నెట్వర్క్ ఆస్పత్రులకు ధీటుగా వైద్యాధికారులు పనిచేసి కనీసం 50 శాతం ఆరోగ్య శ్రీ నిధులు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చే వ్యాధులన్నీ ఎన్రోల్ చేయాలన్నారు. రోగులకు ఆరోగ్యశ్రీ ఆర్థిక ప్రయోజనం కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఆ మేరకు లక్ష్యాలు సాధించేలా కృషి చేయాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిహెచ్ పరిధిలో ప్రతిరోజు ప్రసవాల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రులకు ఎంతమంది వెళ్తున్నారు, ప్రైవేట్ ఆస్పత్రులకు ఎంతమంది వెళ్తున్నారనే అంశాలపై ఆరా తీసి రోజువారి నివేదికలు పంపించాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. ఏ కారణం చేత ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాల్సి వచ్చిందనే అంశాలపై అన్వేషించి నివేదికలు ఇవ్వాలన్నారు. ఇందుకోసం ఏఎన్ఎం, ఆశ వర్కర్లను వివరాలు సేకరించేందుకు వినియోగించాలని డిఎంహెచ్ఓను కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలకు ఇబ్బందులు ఎదురైతే సామాజిక ఆరోగ్య కేంద్రాలకు, ఏరియా హాస్పిటల్ లకు తరలించాలన్నారు. నాడు నేడు కింద ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడంతో పాటు ఆరోగ్య సిబ్బంది కొరత లేకుండా అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుందన్నారు.
రోగులకు, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కు ఆరోగ్య మిత్రలు అనుసంధానకర్తలుగా వ్యవహరించి ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అయిన ప్రతి పేషంటును ఆరోగ్యశ్రీ కిందికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్య మిత్రలు, డిఎంహెచ్వో, జిహెచ్ సూపర్డెంట్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ సమన్వయం చేసుకొని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలను విస్తృతంగా తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు

# గడప గడపలో జగనన్న పాలనపై ప్రజలకు నమ్మకం ఉంది

## -ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు22:గడప గడపలో జగనన్న పాలనపై ప్రజలకు నమ్మకం ఉందని, అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పాల్గొన్నారు. ముందుగా నాయకులు క్రేన్ సాయంతో భారీ గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు.ముందుగా తిమ్మాపురంలోని గ్రామ సచివాలయాన్ని, సిసి రోడ్డును ఎమ్మెల్యే శిల్పా చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే శిల్పా ప్రతి గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి నాలుగేళ్ల పాలనలో అందించిన సంక్షేమ బుక్ లను అందించి ప్రభుత్వ పథకాల లబ్దిని వివరించడం జరిగింది.గ్రామంలో స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని, సంబంధిత అధికారులకు పరిష్కరించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు లబ్ది పొందిన లబ్ధిదారులు జగనన్న పై పూర్తి విశ్వాసంగా ఉన్నారని,సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ముఖ్య మంత్రి జగనన్న కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. కుల, మత, వర్గ, వివక్ష తేడా లేకుండా సంక్షేమ పథకాలను అందిస్తున్న జగనన్న ను, ఎమ్మెల్యే ను ఆశీర్వదించాలని కోరారు.ప్రతి నెలా ఒకటవ తేదీన పింఛన్లు పొందుతున్న వృద్ధుల ఆశీస్సుల్లతో, అమ్మ ఒడి కృతజ్ఞతతో పిల్లలను బడికి పంపుతున్న తల్లుల చిరునవ్వులు ఇలాగే కొనసాగాలంటే వైసీపీ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. పేదవాని సొంతింటి కలను బాధ్యతగా తీసుకొని నెరవేరుస్తున్న ఘనత జగనన్న దే అన్నారు. నవరత్నాల హామీలను 100 శాతం నెరవేర్చిన సీఎం జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే శిల్పా కోరారు.
ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ నాగభూపాల్ రెడ్డి, మహానంది తాహాసిల్దార్ జనార్దన్ శెట్టి, మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, ఎంపీడీవో శివ నాగజ్యోతి, మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, ఎస్ఐ నాగేంద్రప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు, భూ రీ సర్వే డిప్యూటీ తహాసిల్దార్ కామేశ్వర్ రెడ్డి, జెడ్పిటిసి కెవిఆర్ మహేశ్వర్ రెడ్డి,మహానంది దేవస్థానం చైర్మన్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి, సర్పంచ్ శ్రీలక్ష్మి, ఎంపీటీసీ స్వరూప, వైసిపి నాయకులు ఒంటెద్దు వీరారెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# ఏపీయూడబ్ల్యూజే రిలే దీక్షల కు మద్దతు తెలిపిన టిడిపి నాయకులు తాతిరెడ్డి తులసి రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 22:
ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్ కమిటీకి విలేకరులపై జరుగుతున్న అన్యాయాలపైన వారికి మెయిల్ ద్వారా ఫిర్యాదు చేస్తాం అని తాతిరెడ్డి తులసి రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూనంద్యాల జిల్లా మహానంది జర్నలిస్టుపై నమోదైన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని నిత్యం ప్రజల కోసం అటు ప్రభుత్వాలకు ఇటు ప్రభుత్వ అధికారులకు ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ వార్తలు సేకరించి సమాజానికి తెలియజేసే విలేకరులపై కేసులు నమోదు చేయడం సర్వసభ్య సమాజానికి సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా జర్నలిస్టులకు రక్షణకు ప్రత్యేక చట్టము రావాలి, విధి నిర్వహణలో దాడులకు గురవుతున్న జర్నలిస్టుల రక్షణ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టం తీసుకురావాలని అన్నారు. అదేవిధంగా ప్రతినిత్యం వాస్తవాలు రాసే జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించడం కేసులు పెట్టి మానసికంగా వేధించడం ఇంతకంటే మూర?త్వం ఇంకొకటి ఏదైనా ఉంటుందా అనే ప్రశ్నించారు. కాబట్టి విలేకరులపై వెంటనే కేసులు ఎత్తేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై నమోదైన అక్రమ కేసుల ఎత్తివేతపై సోమవారం ఎపియుడబ్లుజె ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహారదీక్ష లు మంగళవారం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు మధుబాబు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాంసుందర్ లాల్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చలం బాబు , ఏపీయుడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి ఉస్మాన్ భాష, జిల్లా కమిటీ సభ్యులు చల్లా మధు, బాలు నాయక్, రాజేష్ కుమార్, నాగమణి, రాణి ,వెలుగోడు నుంచి విశాలాంధ్ర విలేకరి రఘు రాముడు సూర్య విలేకరి చంద్ర శేఖర్ తదితరులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు చేశారు.
ఈ కార్యక్రమంలో కాపు సామాజిక నాయకుడు చింతల సుబ్బరాయుడు మండ్ల గుర్రప్ప, టి.టిఆర్ అసోసియేట్ సభ్యులు పాల్గొని జర్నలిస్టులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.



# అన్నదాతకు ఆందోళన తప్పదా!

**-అన్నదాతకు అభయమిచ్చేది ఎవరు?**
**-ఖరీఫ్ సాగు గట్టెక్కేనా?**
**-సాగునీటిపై స్పష్టత ఇవ్వని అధికారులు.**
**-60 శాతం వరి సాగు మిగిలిన 40 శాతం వరి సాగుకు సిద్ధం చేస్తున్న రైతులు.**
**-సాగునీటిపై అయోమయం నెలకొన్న వైనం.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 22:
గత కొన్ని నెలల క్రితం కురిసిన వర్షాల కారణంగా ఆల్మట్టి జూరాల నారాయణపురం రిజర్వాయర్ల నుండి శ్రీశైలం ప్రాజెక్టుకు 862 అడుగుల నీటిమట్టం చేరింది. ఎనిమిది వందల యాభై నాలుగు అడుగుల వద్ద నుండి శ్రీశైలం రిజర్వాయర్ ద్వారా పోతిరెడ్డిపాడు నుండి వెలుగోడు రిజర్వాయర్కు సాగునీటిని విడుదల చేసేవారు. కానీ ఈ సంవత్సరం 862 అడుగుల నీటిమట్టం చేరిన వెలుగోడు రిజర్వాయర్కు సాగునీటి అందించడంలో అధికారులు ప్రజాప్రతినిధులు విఫలమయ్యారు. కొన్ని రోజుల క్రితం రిజర్వాయర్ లోకి పోతిరెడ్డిపాడు ద్వారా సాగునీరు వదిలారు. దీంతో వెలుగోడు రిజర్వాయర్ నీటిమట్టం దాదాపు తొమ్మిది టీఎంసీల వరకు చేరుకుంది. అయినా సరే అధికారులు రైతులు ఒరిస్సాగు చేసుకోకూడదని ఆరుతడి పంటలు వేసుకోవాలని సూచించారు. అప్పటికే బండి ఆత్మకూరు మండలంలో కేసీ కెనాల్ తెలుగు గంగా కుందూ నది కింద 60 శాతం మంది రైతులు వరి పంటను సాగు చేశారు. వారం రోజుల క్రితం వెలుగోడు రిజర్వాయర్ నుండి తెలుగు గంగకు సాగునీరు అందించడంతో మిగిలిన 40 శాతం మంది రైతులు వరి సాగుకు సిద్ధమయ్యారు. బండి ఆత్మకూరు మండలంలో ఎక్కువ శాతం వరి పంటకు మాత్రమే అణువుగా ఉంటుంది. మెత్తల మెట్ట పంటల సాగుకు అనువుగా ఉండకపోవడంతో మండలంలో ప్రతి గ్రామంలో ప్రతి రైతు వరి సాగుకు సన్నద్ధమయ్యారు. అధికారులు మాత్రం సాగునీరు వస్తుందని చెప్పడం లేదు. సాగునీరు అందించలేమని కూడా చెప్పడం లేదు. కానీ వెలుగోడు రిజర్వాయర్ నుండి తెలుగు గంగకు సాగునీరు అందించడంతో ధైర్యంగా రైతులు వరి సాగు చేస్తున్నారు. అధికారుల ద్వంద్వ ప్రకటన ద్వారా ఖరీఫ్ సాగు సందిగ్ధంలో పడింది. ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో అన్నదాతల పరిస్థితి అధ్వానంగా మారింది. వెలుగోడు రిజర్వాయర్ లో నీటిమట్టాన్నిబట్టి వారబందీలోనైనా సాగునీరు అందించి ఖరీఫ్ సాగు సక్రమంగా పండేలా చూడాలని అన్నదాతలు కోరుతున్నారు. ఇప్పటికైనా సాగునీటిపై ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని అధికారులు దృష్టి సారించి సాగునీటిపై స్పష్టమైన ప్రకటనలు చేయాలని అన్నదాతలు కోరుతున్నారు. స్పష్టమైన ప్రకటన చేయకుండా సాగునీరు వదలడంతో రైతులు వరి నాట్లు వేసిన తర్వాత సాగునీరు బందు చేస్తే రైతుల పరిస్థితి అధోగతిపాలవుతుంది. ఇప్పటికైనా తెలుగు గంగా అధికారులు వెలుగోడు రిజర్వాయర్ నుండి సాగునీరు అందించే పూర్తి సమాచారాన్ని తెలియజేయాలని అన్నదాతలు కోరుతున్నారు.



## జర్నలిస్టులపై దాడులు అక్రమ కేసులకు నిరసనగా

# రిలే నిరాహార దీక్ష

- పాత్రికేయులపై అక్రమ కేసులా ! ● కౌంటర్ కేసులను ఎత్తి వేయాలి. ● నంద్యాలలో రిలే నిరాహార దీక్షలు
- పరిష్కారం లభించే వరకు దశల వారిగా ఉద్యమం ఉద్ధతం. ● మద్దతు పలికిన పార్టీలు వివిధ విద్యార్థి - ప్రజా సంఘాలు.








ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 22:

జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని వినతి ప్రభుత్వానికి, ప్రజలకు వారధులైన పాత్రికేయులపై అక్రమ కేసులు ఏమిటని ప్రధాన పార్టీల నేతలు ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో పాత్రికేయులు ఫోర్త్ ఫిల్లర్ లాంటివారని, అలాంటి వారిని కేసులతో లొంగదీసుకోవాలని చూడటం హేయమైన చర్యగా అభివర్ణించారు. పాత్రికేయులపై నమోదైన కేసులను ఎత్తి వేసే వరకు జర్నలిస్టులకు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. నంద్యాల జిల్లా కేంద్రంలో జిల్లాలో పాత్రికేయులపై నమోదైన అక్రమ కేసులను ఎత్తి వేయాలన్న నినాదంతో ఎపియుబ్ల్యూజే ఆధ్వర్యంలో మంగళవారం రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. కౌంటర్ కేసులను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. కేసులపై పరిష్కారం లభించే వరకు ఉద్యమాన్ని దశల వారిగా ఉధృతం చేస్తామనినంద్యాల జిల్లా కమిటి ప్రకటించింది. రిలే నిరాహార దీక్షలకు ప్రతిపక్ష తెలుగుదేశం, కాంగ్రెస్, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు మద్దతు ప్రకటించారు. జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని కోరారు. నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చౌక్లో మంగళవారం రిలే నిరాహార దీక్షలను మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్లు ప్రారంభించారు. మంగళవారం దీక్షలో నంద్యాల జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్యామసుందర్లాల్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి సాయివర్మ, సహాయ కార్యదర్శి మహబూబ్బాష, బాధితులు మధు గౌడ్, మధు, నాగమణి, ఎలిజబెత్ రాణి, శివకుమార్ నాయుడు, హర్షద్ అలీఖాన్ కూర్చున్నారు. దీక్షా శిబిరాన్ని టీడీపీ యువనాయకుడు భూమా జగత్ విఖ్యాత్రెడ్డి, రామచంద్రుడు, లక్ష్మణ్, చింతలయ్య, రాజు నాయుడు, రవీంద్ర నాయక్, ఓబులేసు, రియాజ్, జయరాజు, సంపత్, శ్యామసుందర్ గుప్తా, చంద్ర, నాగరాజు, ప్రసాద్, చంద్రమౌళి, జనార్ధన్, నవీన్, శంకర్, సుబ్బారావు, కరీముల్లా, మజిద్ తోపాటు జిల్లా ఆర్యవైశ్య సంఘం మద్దతు ప్రకటించింది. నేతలు మాట్లాడుతూ ప్రశ్నించే ప్రతి వారిపై కేసులు నమోదు చేయడం పరిపాటిగా మారిపోయిందన్నారు. ప్రభుత్వ కార్యక్రమంలో పాత్రికేయులపై దాడి జరిగినా ఇంత వరకు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి స్పందించకపోవడం దారుణమన్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్ళే విలేఖరులపై దాడులు జరిగితే రోడ్లపైకి వచ్చే పరిస్థితి ఏ రాష్ట్రంలోలేదన్నారు. యూనియన్ నాయకులు శ్యామ్, మధు, చలంబాబులు మాట్లాడుతూ జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. అక్రమ కేసు విషయాన్ని జిల్లా ఎస్పీతోపాటు కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళామన్నారు. నెల రోజులు దాటినా న్యాయం జరగలేదన్నారు. న్యాయం చేస్తామని హామీ ఇస్తున్నారని, క్షేత్ర స్థాయిలో అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లోనే నిరసన కార్యక్రమాలకు దిగాల్సి వచ్చిందన్నారు. కేసులు ఎత్తివేతపై స్పష్టమైన హామీ వచ్చే వరకు కొనసాగిస్తామన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాల్లో, మండల స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. పాత్రికేయుల సమస్యలను ప్రజల దృష్టికి తీసుకొని వెళ్ళేందుకు వినూత్న కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఉమ్మడి కర్నూలు జిల్లాలో నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కాశీపురం ప్రభాకర్రెడ్డి, భాస్కర్రెడ్డి, ఉస్మాన్ బాష, రాజ్కుమార్ రెడ్డి, చల్లా మధు, ప్రదీప్, శరత్, విజయ్, బాలు నాయక్, ఫిరోజ్, హిదయతుల్లా, మల్లేష్, సుజీవ్, సత్య, కిశోర్, సాయి, రాజేష్, పవన్, జయభారత్రెడ్డి, రాజు, సతీష్, సురేష్, నూర్, నాగరాజు, శివకుమార్, తదితర సీనియర్, జూనియర్, పాత్రికేయులు పాల్గొన్నారు. దీక్షలను టీడీపీ సీనియర్ నేత తాతిరెడ్డి తులసిరెడ్డి విరమింప చేశారు. ఆయన వెంట కృపాకర్, కరీముల్లా, శంకర్, శ్రీను, భాస్కర్రెడ్డి, చింతలపల్లె సుబ్బరాయుడు, చాబోలు గుర్రప్ప, మజీద్, తదితరులు ఉన్నారు




